నేటి దినపత్రిక
సూర్య
తూర్పు గోదావరి
సోమవారం,23 ఏప్రిల్ 2018 8పేజీలు



# నాల్గవ సారి జెఎన్‌టియుకెకే ఎంసెట్ నిర్వహణ

– కన్వీనర్ సాయిబాబుకు ప్రత్యేక అభినందనలు

– సెట్ కీ విడుదల చేసిన హెచ్ఆర్‌డి మంత్రి గంటా శ్రీనివాస్

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ఎంసెట్ – 2018ను నిర్వహించే బాధ్యతను జెఎన్‌టియుకెకు అప్పగించడం జరిగిందని, దీనిని వారు విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు సూచించారు. మిగతా2లో

# నాల్గవ సారి జెఎన్‌టియుకెకే ఎంసెట్ నిర్వహణ

మొదటిపేజి తరువాయి

ఆదివారం జెఎన్‌టియు సమావేశపు హాలులో ఎపిఎంసెట్ 2018 పేపర్ కోడ్‌ను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా జెఎన్‌టియు కాకినాడ ఎపిఎంసెట్‌ను ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని, ఈ సంవత్సరం కూడా ఎంసెట్‌ను నిర్వహించే బాధ్యతను జెఎన్‌టియుకెకి అప్పగించడం జరిగిందని, దీనిని విజయవంతంగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థకు ఎక్కువగా ప్రాధాన్యత, ప్రాముఖ్యతనిచ్చిందని తెలిపారు. విద్యను నాలెడ్జ్‌గా, ఎడ్యుకేషన్ హబ్, మోడల్స్, ఎడ్యుకేషన్ రిఫామ్స్‌కు కృషి చేస్తుందని, రాష్ట్ర బడ్జెట్‌లో 15 శాతం విద్యకే వినియోగిస్తోందని, 25,003 కోట్ల రూపాయలు విద్యకు ఖర్చు చేస్తోందన్నారు. లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని ఆయన చెప్పారు. సమాజాన్ని మార్చే శక్తి విద్యకే ఉందని, విద్యా విధానంలో సంస్కరణలు తీసుకురవడం జరిగిందన్నారు. 2014 నుండి అకడమిక్ క్యాలెండర్‌కు ప్రాధాన్యతనిచ్చి ఖచ్చితంగా పరీక్షలలో క్వాలిటీ మెజర్స్ నిర్వహిస్తున్నందున, పరీక్షల్లో కొంత ఉత్తీర్ణతా శాతం తగ్గినప్పటికీ మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. మొత్తం ఎపిఎంసెట్ 1423 కేంద్రాల్లో ఏర్పాటు చేసి వాటిలో సిసి కెమేరాలు ఏర్పాటు చేశామని, దీని ద్వారా మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ లేకుండా నిరోధించవచ్చన్నారు. పరీక్షల్లో జంబ్లింగ్ విధానం ద్వారా విద్యార్థులకు సెంటర్లు మార్చడం జరుగుతుందని, ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎంసెట్ పరీక్షకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి నిర్వహించడం జరుగుతుందని, 2017 నుండి ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించి, దేశంలోనే మన రాష్ట్రం అమలు చేస్తుందన్నారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా రికార్డ్ టైమ్‌లో ఫలితాలు ప్రకటించడం జరుగుతుందని, ఎపి ఎంసెట్‌తో పాటు అన్ని సెట్లను ఆన్‌లైన్‌లో పారదర్శకంగా, జవాబుదారితనంతో త్వరితగతిన నిర్వహించడానికి అత్యంత ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం జెఎన్‌టియుకెకు ఉందన్నారు. ఫలితాలు ప్రకటించడం, క్లాసులు ఎడ్మిషన్‌లు అన్ని సకాలంలో జరుగుతున్నాయన్నారు. రాష్ట్రటంలో ఎపి ఎంసెట్ 2018 ఇంజనీరింగ్‌కు 1,99,309, అగ్రికల్చర్ 77,686 మొత్తం 2,75,995 మంది దరఖాస్తు చేసి ఉన్నాయని, ఈ పరీక్షలు ఈ నెల 22, 23, 24, 25 తేదీలలో జరుగుతాయన్నారు. తెలంగాణాలోని హైదరాబాదులో కూడా నిర్వహించుటకు పకడ్బందీ చర్యలు తీసుకున్నామన్నారు. ఇంజనీరింగ్ పరీక్షను ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.30 గంటల వరకు బిటెక్ ఇంజనీరింగ్ బయో టెక్నాలజీ, డైరీ టెక్నాలజీ, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, బిఎస్‌సి అగ్రిక్చర్, బి.ఫార్మసి, ఫార్మడి కోర్సులలో ఇంజనీరింగ్ పరీక్షల ద్వారా ప్రవేశాలు కల్పిస్తామన్నారు. అగ్రికల్చర్ పరీక్షను 25వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటకు, మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. బి.ఫార్మశీ, ఫార్మాడి కోర్సుల బిఎస్సీ హార్టికల్చర్, బివిఎస్‌సి, ఎహెచ్/బిఎఫ్ఎస్‌సి కోర్సులలో అగ్రికల్చర్ పరీక్షల ద్వారా ప్రవేశాలు కల్పిస్తామన్నారు. ప్రిలిమినరీ కీను ఈ నెల 25వ తేదీన ఎపి ఎంసెట్ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని, ఈ కీపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 27వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించబడునని మంత్రి తెలిపారు. ఎపి ఎంసెట్ ఫలితాలను మే 3వ తేదీ విడుదల చేస్తామన్నారు. ప్రతీ సెషన్‌కు 35వేల మంది హాజరయ్యేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు, లైటింగ్, మెడికల్ అండ్ హెల్త్, ట్రాన్స్‌పోర్టు అన్నీ ఏర్పాట్లు చేయాలని ఎంసెట్ బృందానికి మంత్రి సూచించారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు హాజరు కావాలని, వారికి ఇచ్చిన కంప్యూటర్లను చెక్ చేసుకోవచ్చని, ఏమైనా లోటుపాటులు ఉంటే నిర్వాహకులకు తెలియజేస్తే వారు సరి చేస్తారన్నారు. ఒకటి రెండు నిముషాలు విద్యార్థులు ఆలస్యమైతే జెన్యూస్ రిజన్ అయితే మానవతా ధృక్పథంతో పరీక్షా కేంద్రాలకు అనుమతించాలన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం ఎంపి పండుల రవీంద్రబాబు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, జెఎన్‌టియుకె ఇన్‌చార్జ్ విసి, ఎంసెట్ చైర్మన్ రామకృష్ణారావు, కన్వీనర్ సిహెచ్.సాయిబాబు, ప్రిన్సిపాల్ ప్రసాదరాజు, రెక్టార్ పూర్ణానందం, రిజిస్ట్రార్ వివి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.